క్లుప్తంగా

నామినేషన్‌కు తరలిరండి



ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ధర్మవరంలో బుధవారం జరిగే నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలంతా పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కోరారు. పట్టణంలోని శివానగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉదయం 8గంటలకు భారీ ర్యాలీగా పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్నానని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానం 2006లో మొదలైందని, అప్పటి నుంచి నియోజకవర్గ ప్రజలంతా తన కష్టసుఖాల్లో భాగస్వాములయ్యారన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలంతా హాజరుకావాలని కోరారు.

బత్తలపల్లి: వైఎస్సార్‌సీపీ ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బుధవారం నామినేషన్ వేయనున్నారని, కార్యక్రమానికి మండలంలోని ప్రతి ఒక్కరూ తరలిరావాలని ఆ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి మంగళవారం కోరారు. ఉదయం 7 గంటలకు బత్తలపల్లిలోని శివాలయం వద్దకు చేరుకోవాలన్నారు.

ముదిగుబ్బ: ధర్మవరంలో బుధవారం జరిగే ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి కోరారు. మండలం నుంచి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో తరలిరావాలన్నారు.

నేడు 'దుద్దుకుంట' నామినేషన్

పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బుధవారం నామినేషన్ వేయనున్నారు. ఉదయం 9 గంటలకు సత్యమ్మ ఆలయం నుంచి చిత్రావతి బైపాస్ మీదుగా ఆర్డీఓ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలిరావాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కోరారు.

ఓడీచెరువు: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నామినేషన్‌లో భాగంగా పుట్టపర్తిలోని సత్యమ్మ సర్కిల్ వద్దకు బుధవారం ఉదయం 9 గంటలకు చేరుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజునాయుడు పేర్కొన్నారు. మండలం నుంచి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

కొత్తచెరువు: వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బుధవారం నామినేషన్ వేయనున్నారు. కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని ఆ పార్టీ మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి కోరారు.

పేదల సంక్షేమమే వైఎస్సార్ సీపీ లక్ష్యం

కదిరి అర్బన్: పేదల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని ఆ పార్టీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం ముత్యాలచెరువు పంచాయతీలోని అలీపూర్‌తండా, వరిగిరెడ్డిపల్లి, కట్లతండా, వరిగిరెడ్డిపల్లి తండా, కేఎస్ పాళెం, యాకాల్‌చెరువుపల్లి, గొల్లొల్లచెరువు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం నవరత్నాల పథకం తీసుకువచ్చి వారి అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు పొందవచ్చన్నారు. టీడీపీకి ఓటేస్తే పేదలు పూర్తిగా నష్టపోతారని తెలిపారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో చంద్రబాబు మరోసారి ప్రజల్ని మోసం చేసేందుకు యత్నిస్తున్నాడని చెప్పారు. బాబు మాయలో పడి మోసపోకుండా వైఎస్సార్‌సీపీ గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ హిందూపురం ఎన్నికల పరిశీలకుడు వజ్ర భాస్కరరెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ లింగాల శివశంకర్‌రెడ్డి, సీనియర్ నేత టీఎం మైనోద్దీన్, ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, లీగల్ సెల్‌జోనల్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వర్‌రెడ్డి, నాయకులు కృపాకర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, సర్పంచ్ శుభలేఖ విశ్వనాథ్, కేఎస్‌పాళెం సర్పంచ్ రాఘవ. ఎస్టీ సెల్ నాయకులు క్రిష్ణానాయక్, మండల కన్వీనర్ ప్రకాష్, గోపాలక్రిష్ణ, ప్రభాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

వైఎస్సార్‌సీపీలో చేరిక

నల్లచెరువు: దేవరింటిపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త షకూర్ అతని కుటుంబ సభ్యులు వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మొండెం రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ కండువాలువేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నరసిహారెడ్డి, రమణారెడ్డి, వెంకటరెడ్డి,ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందన

బత్తలపల్లి: టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ఎంఈఓ సుధాకర్‌నాయక్, ఉపాధ్యాయులు అభినందించారు. మంగళవారం రామాపురం జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం వెంకటనాయుడు అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినులు మౌనిక, ప్రియాంక మండల స్థాయిలో ప్రతిభ చాటారన్నారు. మౌనిక పాట్నాలో జరిగిన అంతర్రాష్ట్రాల జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఏపీ తరపున పాల్గొని రెండో స్థానంలో నిలిచిందన్నారు. డీఈఓ మీనాక్షి విద్యార్థినులను ఫోన్‌లో అభినందించారు. పీఈటీ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు శ్రీరాములు మహమ్మద్‌జాన్, చంద్రశేఖర్, గంగిరెడ్డి, రవీంద్ర, లక్ష్మీనారాయణ, విద్యార్థినీల తల్లిదండ్రులు హరికృష్ణ, నారాయణస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయాన్ని కాంక్షిస్తూ దుర్గమ్మకు పూజలు



ఎమ్మెల్యే కేతిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 1001టెంకాయలు కొడుతున్న దృశ్యం

ధర్మవరం: ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అఖండ విజయం సాధించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు బాలిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు చింతా భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వేముల అమర్‌నాథ్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు వినయ్‌తేజ్‌గౌడ్, రెడ్డి వారి రాజశేఖర్‌రెడ్డి స్థానిక దుర్గమ్మ ఆలయంలో ప్రత్యే పూజలు నిర్వహించారు. అనంతరం 1001 టెంకాయలు కొట్టారు. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలోనే ధర్మవరం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా నిలిపిన కేతిరెడ్డి మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి ఉన్నత పదవులు అలంకరించాలని, బుధవారం నామినేషన్ కార్యక్రమం విజయవంతం కావాలని వేడుకున్నట్లు నాయకులు తెలిపారు. నాయకులు చందు, పవన్, రాజా, సాయి, ముని, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో టీడీపీకి ఎదురుదెబ్బ



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ మద్దతుదారులతో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

- 3వ వార్డుకు చెందిన 58 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

పుట్టపర్తి: పట్టణంలో టీడీపీకి ఎదురు దెబ్బ తగిలింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం 3వ వార్డుకు చెందిన 58 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరు కొన్నేళ్ల నుంచి టీడీపీకి గట్టి మద్దతుదారులుగా ఉన్నారు. జగనన్న ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు వారు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. పార్టీలోకి చేరిన వారిలో టీడీపీకి చెందిన సాయికృష్ణ, మధుబాబు, సాయి జగన్, గణేష్, జయలక్ష్మి, రాజేష్, సాయి తేజ, శ్రీనివాసులు, మంజునాథ్, గౌరవ్‌సర్జే, లక్షయ్,అశోక్, నిరంజన్, రాము, నాగసాయి, హరినాథ్, విజయకుమార్, వినయ్, ప్రశాంత్, పవన్, లోకేష్, సతీష్, భూషణ, సాయికిరణ్, గణేష్‌నాయక్, దీపక్, దినేష్, రామకృష్ణ, బద్రి, మంజునాథ్‌నాయక్, జ్యోతి వెంకట్, చంద్రాయుడు, శ్రీనివాసులు, శివతేజ, సాయినాథ్, సత్యం, హర్ష, జశ్వంత్, నరేశ్, రంజిత్, మోహన్, హరి, రవికుమార్, ఇషాన్ ఉన్నారు.

ఒకరికి తీవ్రగాయాలు

బత్తలపల్లి: తాడిపత్రి రోడ్డులోని జగనన్న కాలనీ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం.. తాడిపత్రి సమీపంలోని తురకపట్నంకు చెందిన శ్రీనివాసులు తన కుమార్తెకు సెలవులు రావడంతో పిలుచుకొని వెళ్లడానికి బైకులో వచ్చి తిరుగు ప్రయాణయ్యారు. బత్తలపల్లి దాటిన తరువాత ఓ వ్యవసాయ పొలం వద్ద మామిడి కాయలు కొనుగోలు చేసుకొని కారును తిప్పుకుంటున్న సమయంలో బైకుపై వస్తున్న శ్రీనివాసులు కారును ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో శ్రీనివాసులుకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే కారు డ్రైవర్ తన కారులోనే ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతుడి ఆచూకీ లభ్యం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఎల్2 కేతిరెడ్డికాలనీ సమీపంలో సోమవారం రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి ఆచూకీ లభ్యమైంది. హిందూపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు.. కేతిరెడ్డికాలనీలో నివసిస్తున్న ఆళ్ల మధుసూదన్ చేనేత కార్మికుడుగా ఉంటూ కుటుంబ పోషణకు అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య పద్మావతమ్మ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

అట్టహాసంగా రాతిదూలం లాగుడు పోటీలు



రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి



లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

తాడిమర్రి: స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా డీసీఎంఎస్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాతిదూలం పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పోటీలను ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు. రాతి దూలం పోటీల్లో 8 జతల వృషభాలు పాల్గొన్నాయి. వైఎస్సార్ జిల్లా, వల్లూరు మండలం, సీ కొత్తపల్లికి చెందిన మామిళ్ల సుబ్బారెడ్డి వృషభాలు ప్రథమ, అదే జిల్లా వల్లూరు మండలం, దాసరిపల్లికి చెందిన మెలకల చిన్నవెంకన్నకు చెందిన వృషభాలు ద్వితీయ, అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం, వడియంపేటకు చెందిన పల్లాబుచ్చిరెడ్డి, లక్ష్మీరెడ్డి వృషభాలు తృతీయ, అదే జిల్లా పెద్దపప్పూరు మండలం, తురకపల్లికి చెందిన సీ.భారతి వృషభాలు నాలుగో, అదే జిల్లా, పామిడికి చెందిన ఎర్రన్న వృషభాలు ఐదో, వైఎస్సార్ జిల్లా, పులివెందుల మండలం, చిన్నరంగాపురం ఎస్ విశాంత్ వర్ధన్‌కు చెందిన వృషభాలు ఆరో, వైఎస్సార్ జిల్లా, ఆర్‌ఎస్ కొండాపురం మండలం బెడదూరు గ్రామానికి చెందిన బీ.రమణమ్మకు చెందిన వృషభాలు ఏడో స్థానంలో నిలిచాయి. పోటీల నిర్వాహకులు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి విజేతలకు వరుసగా రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.25 వేలు, పోటీలో పాల్గొన్న వృషభాల యజమానులకు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లిరెడ్డి అశ్వర్థ, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, నాయకులు మారక శివారెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, సల్లాపురం బాలరమణారెడ్డి, యువజన మండల కన్వీనర్ సిద్దే మోహన్‌రెడ్డి, సిద్దే ఆదిరెడ్డి, తాడిమర్రి శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు పుల్లయ్య, వెంకటనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నల్లచెరువు: సానేవారిపల్లికి చెందిన చింతలమ్మ (57) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మొండెం రవికుమార్‌రెడ్డి మంగళవారం గ్రామంలోని మృతురాలి ఇంటి వద్దకెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ఆదేశాల మేరకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నరసిహారెడ్డి,వెంకటరెడ్డి, చెన్నకేశవరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్‌సీపీకి వచ్చే నష్టం ఏమీ లేదు'



మాట్లాడుతున్న నాయకులు

ఎన్పీకుంట: ఎదురుదోన సర్పంచ్ నాగమునీశ్వరనాయుడు పార్టీ మారినంత మాత్రమే తమ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. ఎదురుదోన గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, సీనియర్ నాయకులు బాలక్రిష్ణనాయుడు విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల్లో నాగమునీశ్వరనాయుడు వైఎస్సార్‌సీపీ మద్దతుతో గెలుపొందాడన్నారు. ఇప్పుడు తన స్వార్థం కోసం పార్టీ మారడన్నారు. ఆయన పార్టీ మారినా తమ క్యాడర్ చెక్కు చెదరలేదన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్క కుటుంబానికి మంచి జరిగిందని, సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మెజారిటీ తెచ్చేలా ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా కష్టపడి పని చేస్తామని ఈ సందర్భంగా వారు తెల్చిచెప్పారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, బీసీసెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవయ్య, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, నాయకులు ఆంజనప్పనాయుడు, రంగారెడ్డి, విజయారెడ్డి, గ్రామకన్వీనర్ క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.